పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు











# జగనన్న కాలనీల్లో అవినీతి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 24**

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన జగనన్న కాలనీలో అవినీతి జరిగిందని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలను విన్నవించగా, వాటి పరిష్కారాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీలో భారీ దోపిడీ జరిగిందని విమర్శించారు. కందుకూరు మండలంలో 15 లేఅవుట్లు వేయగా భూమి కొనుగోళ్ళు, చదును చేయడం లాంటి పనుల కోసం దాదాపు 8 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. మొత్తం 506 మంది లబ్ధిదారులకు ఇళ్ళు మంజూరు చేస్తే, కేవలం 54 ఇళ్ళు మాత్రమే కట్టారని అన్నారు. మొత్తంగా 11 కోట్లు ఖర్చు చేస్తే పది శాతం కూడా ఇళ్ళు నిర్మించలేదని చెప్పారు. మిగిలిన లబ్ధిదారులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో టిడ్కో ద్వారా చంద్రబాబు ఎంతోమంది పేదలకు సొంత ఇళ్ళు అందించారని, ప్రస్తుతం పట్టణంలో 2 సెంట్లు, పల్లెల్లో 3 సెంట్లు చొప్పున స్థలాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ క్రాప్ విధానంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, కౌలు రైతులకు కూడా ఈక్రాప్ సౌకర్యం ఈ ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. అలాగే 90 శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల భీమా పథకం పైన కూడా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆర్డిడిఎస్ స్కీం ద్వారా త్వరలో జరగనున్న గ్రామసభల్లో విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. లో వోల్టేజ్ సమస్య నివారణకు పలుకూరుకు కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనట్లు ఎమ్మెల్యే చెప్పారు. మహాకూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత తమ పైన, అధికారులపైన ఉందని నాగేశ్వరరావు అన్నారు. అధికారులు బాధ్యతతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇంటూరి సుశీల, జడ్పిటిసి తొట్టెంపూడి అనసూర్య, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ ఇక్బాల్, డిఎల్ పిఓ కృష్ణమోహన్, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంచాయితీకి మంజూరైన ట్రాక్టర్ల విషయంలో

# న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 24**


రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భట్టిప్రోలు గ్రామపంచాయతీకి మంజూరైన రెండు ట్రాక్టర్ల విషయంలో నెలకొన్న వివాదం పరిష్కారం కానిపక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని భట్టిప్రోలు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కొందరు,వైసిపి పార్టీ శ్రేణులు తెలిపారు. శనివారం భట్టిప్రోలు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014- 19 తెలుగుదేశం ప్రభుత్వం గ్రామపంచాయతీకి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రెండు ట్రాక్టర్లను మంజూరు చేసిందని, ఆ ట్రాక్టర్లు పంచాయతీ పారిశుద్ధ్య పనులకు ఎప్పుడు వినియోగించడం జరగలేదని,ఆ ట్రాక్టర్లను బయట వ్యక్తులు ఏ విధంగా చేజిక్కించుకున్నారో పాలకవర్గానికే తెలియదని వారు ఆరోపించారు. ట్రాక్టర్లకు సంబంధించిన రుణ బకాయి చెల్లించమని ఎస్సీ కార్పొరేషన్ పంచాయితీకి తాఖీదులు పంపడం జరిగిందన్నారు. నోటీసులు అందిన పి దప మాత్రమే ట్రాక్టర్ల విషయం ప్రస్తుత పాలకవర్గ సభ్యులకు తెలియయవచ్చిందన్నారు. ఈ విషయాల న్ని తెలిసిన ప్రస్తుత కార్యదర్శి పంచాయితీకి సంబంధం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పంచాయతీకి సంబంధం లేని పక్షంలో నోటీసులు పంచాయితీకి ఎందుకు వచ్చాయో తెలియపరచాలని వారు ఈవోను ప్రశ్నించారు. ఈ విషయం పరిష్కారం కానిపక్షంలో, కార్పొరేషన్ కు సదరు లబ్ధిదారులు పైకం చెల్లించని పక్షంలో, పంచాయతీ న్యాయస్థానాన్ని ఆశ్రయించటం జరుగుతుందని వారు పేర్కొన్నారు.



అదేవిధంగా పంచాయతీ సమావేశ మందిరానికి సంబంధించిన ఫర్నిచర్ విషయంలో కూడా అవకతవకలు జరిగాయని,దానికి సంబంధించిన వర్కు, ఏం బుక్కులో నమోదు చేయబడలేదన్నారు. గ్రామంలోని దేవస్థానానికి తక్కువ ఖరీదులో తెచ్చిన కలపతో పంచాయతీలో వర్కు చేయటం జరిగిందని వారు ఆరోపించారు. కలప ఎక్కడ తెచ్చిన పని జరిగినది పంచాయితీలో,పని జరిగిన విషయం ఏం బుక్ లో రికార్డు కానీ పక్షంలో కాంట్రాక్టరే నష్టపోతాడు కదా అని మేజర్ న్యూస్ ప్రతినిధి అడుగగా,దీనిపై వారు మాట్లాడుతూ అప్పటి పాలకవర్గం గానీ,అప్పటి కార్యదర్శిగాని ఎందుకు మిన్నకున్నారో అర్థం కావడం లేదని వారన్నారు. ఈ సమావేశంలో గ్రామ వైసిపి పార్టీ అధ్యక్షుడు కుందేటి రమేష్, సయ్యద్ సిరాజుద్దీన్, కుక్కల వెంకట్రామయ్య, ఎంపీటీసీ కౌతరపు పద్మావతి, కె. భూషణరావు, కొలుసు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు.. అండగా ఉంటా..

**వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ - వైసిపి శ్రేణులలో ఆత్మస్థైర్యా న్ని నింపిన ఇంచార్జ్ వెంకటేష్**





**చీరాల, ఆగస్టు24,పెన్ పవర్**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా,ప్రజా సమస్యల పరిష్కారమేధ్యేయం గా, నిరంతర పోరాటం కొనసా గించేందుకు,అందరికీ అండగా, అందుబాటులో ఉంటానని..., వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు స్పష్టం చేశారు. చీరాల మున్సిపల్ కార్యాలయంలోని, మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో, కౌన్సిలర్లు,వైసిపి ముఖ్య నాయ కులతో నిర్వహించిన సమావే శంలో వైసిపి ఇంచార్జి వెంకటేష్ మాట్లాడుతూ, అధైర్య పడవ ద్దు.., అధికారం ఉన్నా.., లేక పోయినా..., వైసిపి అధినేత జగన్ అన్న పిలుపు మేరకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం కొనసాగిం చాలని, వైసిపి శ్రేణులకు పిలు పు నిస్తూ, వారిలో ఆత్మ స్థైర్యా న్ని నింపారు. కేవలం కాలి చికి త్సకు సంబంధించి, వైద్య సేవ ల నిమిత్తం, కొన్ని రోజులు అం దుబాటులో లేనని, అవాకులు, చవాకులు పేలే వారి మాటల ను, పట్టించుకోవాల్సిన అవస రం లేదన్నారు. నియోజక వర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం పై దృష్టి సారించాలన్నారు. పలు అంశాలపై సమీక్షించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మ న్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు, వార్డు ఇ న్చార్జిలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ జనరేట్ ప్లాంట్

# ప్రారంభోత్సవం

**కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**పరుచూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, సీనియాక్టర్ అశోక్, డా.గొట్టిపాటి లక్ష్మీ**







**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 24**

ముండ్లమూరు మండలం, మరెళ్ల గ్రామం దాతల దాతృత్వం తో గ్రామాలలో అభివృద్ధి తోడ్పాటు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గొట్టిపాటి రవికు మార్, దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , పరుచూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు మన కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్ర మాలకు చేదోడు వాదోడుగా దాతల దాతృత్వం అభినందనీయమని అతిధులు అభిప్రాయపడ్డారు. ముండ్లమూరు మండలం మారెళ్ళ గ్రామంలో ప్రము ఖ సినీ నటులు అశోక్ కుమార్ సహకారంతో సోలార్ పవర్ జనరేటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసుకోవడం అభినందనీయ మన్నారు. సినీ నటులు అశోక్ కుమార్ గారు ప్రజా సేవలో భాగంగా గ్రామాల అభివృద్ధి కోసం మారెళ్ళ గ్రామాన్ని ఎంపిక చేసుకొని పవర్ జనరేటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునేందుకు ఆయన సహకరించడం ఆయన దాతృత్వానికి నిదర్శ నమని వెల్లడించారు వివిధ రంగాలలో అభివృద్ధి చెందిన అనేకమంది ప్రముఖులు అశోక్ కుమార్ గారి బాటలో గ్రామాల అభివృద్ధికి అండగా ఉండాలని కోరారు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు గ్రామాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు గ్రామ సభలకు శ్రీకారం చుట్టారు గ్రామ అభివృద్ధి ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సాధ్యమని వారు తెలిపారు గ్రామాలలో విద్యా వైద్యం విద్యుత్తు రోడ్లు మంచినీరు డ్రైన్లు మరుగుదొడ్ల నిర్మాణం వంటి కనీస మౌలిక సదుపాయాలను సమకూర్చుకునేందుకు స్థానిక సంస్థల ను పరిపుష్టి చేయాలని సంకల్పంతో ప్రజల అభిప్రాయంతో నిధులు దుర్వినియోగం జరగకుండా ప్రజా పాలన అందించేందుకు గ్రామసభలు దోహదపడతాయని వివరించారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించి అభివృద్ధికి సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## నేటి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను ఏర్పాటు చేయాలి

**ఈ.సి. సభ్యురాలు డాక్టర్ కుడుముల అనీలా కుమారి**

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఆగస్టు 24**

మారుతున్న కాలానికి అనుగుణంగా, నేటి సమాజంలో యువతకు ఉద్యోగావకాశాలు, ఉపాధిని కల్పించే నూతన కోర్సులను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ లో రానున్న విద్యా సంవత్సరం నుంచి ఏర్పాటు చేసేందుకు తప్పకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కుడుముల. అనీలా కుమారి విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం ఆమె ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తిని మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై మాట్లాడారు. యూనివర్సిటీ లో ప్రస్తుతం అనేక సాంప్రదాయక మైన కోర్సులు, వృత్తి విద్యా కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అయితే కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే కాకుండా, ప్రైవేటు సంస్థల్లో, ప్రైవేటు రంగంలో యువకులు స్థిర పడేందుకు అవసరమైన నూతన కోర్సులను ప్రవేశ పెట్టడం ద్వారా నిరుద్యోగాన్ని కొంత మేరకు తగ్గించ వచ్చునని ఆమె పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులు దృష్టిలో ఉంచుకుని నేటి యువతకు ఉపాధిని కల్పించే స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను కూడా ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో ప్రవేశ పెట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డాక్టర్ అనీలా కుమారి అన్నారు. ప్రస్తుతం యూనివర్సిటీ పరిధిలో మాష్టర్స్ డిగ్రీ నందు విద్యార్థులకు అందుబాటులో లేనటువంటి ఎం.బి.ఏ హోటల్ మేనేజ్మెంట్, ఎం.బి.ఏ. హాస్పిటల్ మేనేజ్మెంట్, ఎం.బి.ఏ. మీడియా మేనేజ్మెంట్ , జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ టోబాటుగా స్కిల్స్ డెవలప్మెంట్ కోర్సులను తప్పకుండా ప్రారంభించాలని డాక్టర్ అనీలా కుమారి ఏకేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తికి వివరించారు. ఈ.సి. సభ్యురాలు డాక్టర్ కుడుముల అనీలాకుమారి చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి రానున్న విద్యా సంవత్సరం నుంచి సదరు కోర్సులను యూనివర్సిటీ ప్రాంగణంలో నూతనంగా ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నేటి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే ఉద్దేశంతో కొత్త కోర్సులను రానున్న విద్యా సంవత్సరం నుంచి తప్పకుండా ప్రారంభించడానికి సుముఖత వ్యక్తం చేసిన ఏకేయూ ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తికి పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనీలా కుమారి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# దర్శి బ్రాంచ్ సాగర్ కాలువలో
# యువకుల గల్లంతుపై ఆరా తీసిన డాక్టర్ లక్ష్మీ




**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 24**

దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దర్శి బ్రాంచ్ కెనాల్ లో యువకులు గల్లంతు అయిన సంఘటన స్థలానికి చేరుకొని దర్శి రామారావు గారు, మురళి గారు అధికారులతో... గల్లంతు అయిన వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎలా జరిగింది... అని స్వయం తెలుసున్నారు. భాదిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. దర్శి బ్రాంచ్ సాగర్ కాలవలో ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు గల్లంతు వారిలో ఒకరు మృతి చెందడం మరో ఇద్దరి ఆచూకీ కోసం వెంటనే గాలింపు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను డాక్టర్ లక్ష్మీ కోరారు జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో మిగిలిన యువకుల కోసం వెంటనే అధికారులు అప్రమత్తతతో గాలింపులు చేపట్టాలని ఆమె కోరారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ తో మాట్లాడారు. అవసరం అయితే ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను రప్పించైన మిగిలిన యువకుల ఆచూకీ కనుగొనాలని డాక్టర్ లక్ష్మి వివరించారు. గల్లంతైన యువకుల కుటుంబాలకు డాక్టర్ లక్ష్మి మనోధయాన్ని తెలియజేశారు.

**ముగ్గురు యువకులు గల్లంతు...:** దర్శి బ్రాంచ్ కాలువలో ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. దర్శి మండలం కొత్తపల్లి, కొర్లమడుగు, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన ముగ్గురు స్నేహితులు ఈతకు వెళ్లి సాగర్ కాలువలో గల్లంతయ్యారు. వారిలో కొత్తపల్లికి చెందిన పోతిరెడ్డి లోకేష్ రెడ్డి (20సం) మృతదేహం లభ్యం కాగా, మరో ఇద్దరి కోసం గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతయిన యువకులు కొర్ల మడుగు, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన కుందూరు కిరణ్ కుమార్ రెడ్డి (19), బత్తుల మణికంఠ రెడ్డి (20) గా స్థానికులు చెప్తున్నారు. గల్లంతైన ముగ్గురు యువకులు దర్శి లో ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు సమాచారం.

## చల్లారెడ్డి పాలెంలో చోరీ నగలు, నగదు అపహరణ




**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 24**

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న చేనేతపురికాలనిలోని ఓ ఇంట్లో దొంగలు పడి ఇంట్లోని నగలు, నగదు, ఓ టివిని అహరించుకుపోయారు. ఓంగోలు రిమ్స్ హాస్పిటల్ లో నర్సుగా పనిసెస్తున్న ఇంటి యాజమానురాలు బి.నాగమణి నైట్ డ్యూటీ చేసి విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చి చూడటంతో ఇంట్లో చోరి జరగడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఇంటి తాళాలు పగలకొట్టి ఇంట్లోని 48 వెల నగదు, రెండున్నర సవర్ల బంగారు గొలుసు తో పాటు ఓ టివిని దొంగలు అపహారింకకుపోయారాణి భాధితులు నాగమణి తేలిపింది. వేటపాలెం ఎస్సే వెంకటేశ్వర్లు ఘటన స్దలానికి చేరుకొని క్లూస్ టీం ను రంగంలోకి దింపి నిందితుల వేలిముద్రలను సేకరిస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సే వెంకటేశ్వర్లు తేలిపారు.

## శ్రీ బలరామ జయంతి సందర్భంగా పశుపోషకులకు సన్మానం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 24**

బలరామ జయంతి సందర్భంగా పశుపోషకులను స్థానిక మార్కెట్ యార్డులో . శనివారం సాయంత్రం ఘనంగాసత్కరించారు ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సనాతన సంప్రదాయంలో పశుపోషణకు అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణ రెడ్డి మాట్లాడుతూ గోమాతను సకలదేవతా స్వరూపంగా పూజించడం భారతదేశం గొప్పతనమన్నారు. గోమాత లో మూడు పుణ్య నదులు అంతర్లీనంగా ఉంటాయని స్కందపురాణంలో చెప్పబడిందన్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న గోవులు,వృషభ రాజములకు అరటి పండ్లు, ఆహారం అందజేశారు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల సమన్వయ కమిటీ అధ్యక్షులు చేరెడ్డి ఎర్రారెడ్డి, రమణ, శివపురం మురళి, వాడకట్టు శ్రీహరి, పలువురు పాల్గొన్నారు.

## కంబాలపాడులో ఘనంగా కందుల విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు


**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 24**

మండలంలో ని కంబాలపాడు గ్రామంలో శనివారం నాడు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఆ గ్రామంలో వెలసిన అంకాలమ్మ దేవస్థానానికి కందుల విగ్నేష్ రెడ్డి చేరుకొని ప్రత్యేక పూజలు జరిపారు ముందుగా బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, ఆలయ నిర్వాహకులు బెల్లంకొండ శ్రీనివాసరావు కందుల విగ్నేష్ రెడ్డికి ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడుగా అందరి ఆదరాభిమానాలు చూరగొంటున్న విగ్నేష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని బెల్లంకొండ శ్రీనివాసరావు ఆకాంక్షించారు అనంతరం దేవస్థాన ప్రాంగణంలో విగ్నేష్ రెడ్డి హరి బర్తడే కేక్ ను కట్ చేసి అక్కడి భక్తులకు, ప్రజలకు పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాం సా, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, కాటూరి శ్రీను, కే రవి కుమార్ రెడ్డి, కె భాస్కర్ రెడ్డి, నారపు శెట్టి ఝాన్సీ ప్రియా నాయుడు కల్లూరి లక్ష్మీ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గాయత్రి ఒలంపియాడ్ లో
## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 22**

పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నడుపుతున్న శ్రీ గాయత్రి ఒలంపియాడ్ స్కూల్లో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషాదరణలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి విద్యాసంస్థల డైరెక్టర్ భరద్వాజ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు . విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు శ్రీ గాయత్రీ విద్యాసంస్థల కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషా చంద్రిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్రిపూడి తహసీల్దార్ ను కలసిన దేశం పార్టీ బీసీ నాయకులు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 24**

మద్రిపూడి మండల తహసిల్దార్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన జ్వాలా నరసింహారావు శనివారం నాడు మండల తెలుగుదేశం పార్టీ బీసీ విభాగపు నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ నరసింహారావు చాలువతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు తహసిల్దార్ నరసింహారావును కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ బీసీ సంఘం నాయకులు ఉప్పు రమణయ్య, ఉప్పు సాయి, కే ప్రసాద్, ఎం ఏడుకొండలు, కే నారాయణ, కే మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## నేడు కూడా చింతలపల్లి ఫీడర్లో విద్యుత్ సరఫరా నిలిపివేత


### అర్ధాంతరంగా నిలిచిపోయిన కొత్త లైన్ ఏర్పాటు పనులు.
### ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత.
### కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 24**

కొమరోలు మండలం చింతల పల్లె ఫీడర్లో శనివారం చేపట్టిన కొత్త లైన్ ఏర్పాటు పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఆదివారం కూడా చింతలపల్లి ఫీడర్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. చింతలపల్లి ఫీడర్ లో గల 11 కేవీ లైన్ లో కొత్త లైన్ ఏర్పాటు చేయుటకు శనివారం పనులు ప్రారంభించామన్నారు .ఆ సందర్భంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేశామని ఆయన చెప్పారు. అయితే కొత్త లైన్ ఏర్పాటు పనులు పూర్తికాక అర్ధాంతరంగా నిలిచిపోయాయని, అందువల్ల ఆదివారం కూడా కొత్త లైన్ పనులను కొనసాగించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు .ఆ కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు చింతలపల్లి ఫీడర్ లోని హనుమంతు రాయనపల్లి, కూరాకు వానపల్లి, కొత్తపల్లి, ఓబులాపురం, మలికేపల్లి ,వర్ధన పల్లి ,చింతలపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టుగా ఏఇ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## నూతన రెండు ఇంద్రబస్సులను ప్రారంభించిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య



**చీరాల, ఆగస్టు24,పెన్ పవర్ :**

చీరాల ఆర్టీసీ బస్టాండ్లో నూతన రెండు ఇంద్ర బస్సు సర్వీసుల ను, చీరాల ఎమ్మెల్యే మద్దులూ రి మాల కొండయ్య శనివారం ప్రారంభించారు.చీరాల-హైదరాబాద్ కు ఏర్పాటుచేసిన, రెండు ఇంద్ర బస్సులలో ప్రయాణించి, తొలి టికెట్ ను ఎమ్మెల్యే కొండ య్య తీసుకొన్నారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మా ట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా త్వర లోనే ప్రారంభిస్తామని తెలిపా రు. కూటమి ప్రభుత్వంలో, ఆర్టీ సీ మరింత అభివృద్ధి చెందు తుందన్నారు. కార్యక్రమంలో చీరాల ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామల, అధికారులు, తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులైన చిన్నారులకు జీవన నైపుణ్యాలపై శిక్షణ

## కొమరోలు పట్టణంలో పర్యటించిన ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నంత ఐఈఆర్టీలు

## దివ్యంగులతో పాటు తల్లిదండ్రులకు జీవనశైలి నైపుణ్యాల పై అవగాహన





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 24**

దివ్యాంగులకు తమ జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేందుకు శనివారం తాము ఐ ఆర్ టి లు శ్రీనివాసరెడ్డి ,సరస్వతి లతో కలిసి కొమరోలు పట్టణంలో పర్యటించామని కొమరోలు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం తెలిపారు. ప్రతి శనివారం దివ్యాంగులైన చిన్నారులకు తమ జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈనెల 24 తేదీన తాము కొమరోలు పట్టణంలో పర్యటించి దివ్యాంగులైన చిన్నారులు ఇళ్లకు వెళ్లి వారికి జీవన నైపుణ్యం పై శిక్షణ, అవగాహన కల్పించామన్నారు. వారే స్వయంగా బ్రష్ తో పళ్ళు తోమటం, ముఖం కడుక్కోవడం, భోజనం చేయడం, నీరు త్రాగటం, దుస్తులు ధరించడం, తల దువ్వుకోవడం, నడవడానికి ప్రయత్నిం చడం తదితర నిత్య జీవన కార్యక్రమాలను వారే నిర్వర్తించుకునే విధంగా ప్రయత్నించేందుకు శిక్షణ ఇచ్చామన్నారు. దీనితో దివ్యాంగులైన చిన్నారులలో మనోధైర్యం, నమ్మకం ఏర్పడి భవిష్యత్తులో వారే తమ జీవన అలవాట్లను స్వయంగా చేసుకునే అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు. దివ్యాంగులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా నిత్యజీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించా మన్నారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు దివ్యాంగులపై ప్రేమానురాగాలు ప్రదర్శిస్తూ, వారు తమ జీవన అలవాట్లను స్వయంగా అలవర్చుకునే విధంగా వారికి సహకరించాలని ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం దివ్యాంగుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి శనివారం దివ్యాంగుల కొరకు తాము సమయం కేటాయించి వారి ఇండ్ల వద్దకు వెళ్లి జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లుగా ఎంఈఓ 2 వెంకటరత్నం తెలిపారు. ఆ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ టి లు మేడం శ్రీనివాసరెడ్డి సంగు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో జరిగిన ఘటన దురదృష్టకరమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు


**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్**
**బాపట్ల ఆగస్టు 24 :**




బాపట్ల సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో ప్రయోగం వికటించి విషవాయువు వెలువడి 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ స్పందించారు జిల్లా కలెక్టర్ వెంకట్ మురళి కి , జెసి సుబ్బారావు కి ఫోన్ చేసి ప్రాంతీయ వైద్యశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. విద్యార్థులకు సత్వర వైద్యం అందించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ సిద్ధార్థ ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆదేశించారు విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు.

## పత్తి పంటకు బదులుగా కంది మినుము పంటలు సాగు చేయాలి

**వ్యవసాయ శాఖ అధికారి డి జవహర్ నాయక్**




**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 24**

మండలం లోని తిమ్మాపురం గ్రామం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్, ఈ పంట నమోదు ను శనివారం తనిఖీ చేయడ ము జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి గ్రామం లో సాగు చేసిన ప్రత్తి, కంది, మిరప అన్ని రకాల పంటలను గ్రామ స్థాయి అధికారులు పొలాల దగరికి వెళ్లి పంట నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పంట నమోదు చేయు ముందు రోజు గ్రామం లో దండురా వేయించి ఆ పరిధిలో ఉన్న రైతులతో కలసి పంట పొలాలను సందర్శించి ఈ పంట నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి రైతులు తప్పనిసరిగా మీరు సాగు చేసిన పంటలను సెప్టెంబర్ 15 లోపల ఖరీఫ్ పంట నమోదు చేపించు కోవాలని తెలిపారు. అలాగే ప్రత్తి పంట కు బదులుగా కంది, మినుము పంటలు సాగు చేయాలనీ, ప్రత్తి పంట లో సస్య రక్షణ చెర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు, విఆర్ఏ, రైతులు పాల్గొన్నారు.

## సిఐ భీమ్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నేతలు

**పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు , పందిటి హరీష్**





**పెన్ పవర్ పామూరు ఆగస్టు 24**

పట్టణంలోని నూతన సిఐగా భీమ్ నాయక్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిఐ భీమ్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు , యారవ శ్రీనివాసులు , బొల్లా నరసింహారావు, పందిటి హరీష్. అనంతరం సిఐ భీమ్ నాయక్ ను శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీర్జాన్ వార్డు మెంబర్ పిడుగు శీను, ఫోర్ మెన్ కమిటీ మెంబర్ పందిటి హరీష్, స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, వాయినేని రాఘవ, పూవ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

## - 2 వేల 56 క్యూబిక్ మీటర్ల ఇసుక గుట్టలు సీజ్


**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 24**

భట్టిప్రోలు మండల పరిధిలో ని కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ప్రభుత్వ అనుమతులు ఎటువంటివి లేకుండా అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ ఎస్ ఐ.ఎం శివయ్య సంయుక్తంగా హెచ్చరించారు. శుక్రవారం రాత్రి మండలంలోని ఓలేరు తూర్పు పాలెం కృష్ణా నదిలో ఇసుకను దంపు చేసి గుట్టలుగా చేస్తున్నట్లుసమాచారం అందిందన్నారు.ఈ నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్,మైనింగ్,శబ్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టామన్నారు రు.ఆ ప్రాంతంలో మూడు గుట్టలుగా ఇసుకను డంప్ చేసి నిలువ చేయడం జరిగిందన్నారు. మూడు ఇసుక గుట్టలను సీజ్ చేసి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామన్నారు.మూడు గుట్టలు 2056 క్యూబిక్ మీటర్ల ఇసుక నిల్వ చేసినట్టు లెక్కల్లో తేలింది అన్నారు. గృహ అవసరాలకు ఎవరైనా గాని ప్రభుత్వం ద్వారా అనుమతులు తెచ్చుకుంటే మేము ఆటంకపరచమమని తహసిల్దార్ తెలిపారు. ఎస్సై శివయ్య మాట్లాడుతూ వెల్లటూరు,ఓలేరు



ప్రాంతాలలో పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## 20వ రోజు చేరిన శ్రావణమాస పూజలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 24**

శ్రావణ మాస పర్వదినా ల సందర్భంగా 20వ రోజైన శనివారము పారాయణా కార్యక్రమం వాసి శ్రీనివాసరావు- ధర్మపత్ని రుక్మిణి దంపతుల గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వహకురాలు బూర్లె అరుణ కుమారి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మం గొప్పదని. ధర్మాన్ని ఆచరించే వారిని ధర్మము యందు అనురక్తిని భగవంతుడు కలిగిస్తాడని. ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని మనం కాపాడితే ఆ ధర్మమే మనలిని రక్షిస్తుందన్నారు. మానవుల ధర్మాన్ని తప్పి ప్రవర్తిస్తే అనేక శారీరక మానసిక బాధలకు గురవుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దుల నళిని,బూర్లె సుజాత శ్రీవాణి,తిరువీధుల నళిని,సూర్యప్రభ, శ్రీదేవి,నాగమణి, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన

# రక్తదాన శిబి రానికి విశేష స్పందన



**చీరాల, ఆగస్టు24,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నా లజి ఆధ్వర్యంలో, ఏర్పాటు చే సిన రక్తదాన శిబిరానికి, విశేష స్పందన లభించింది.కళాశాల ఎన్.ఎస్.ఎస్.ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరాన్ని నిర్వహించి నట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెం ట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రి న్సిపాల్ జగదీష్ బాబు లు సం యుక్తంగా తెలిపారు. రక్త దాన శిబిరాన్ని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు ప్రారం భించారు.ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ జగదీష్ మాట్లాడుతూ, అన్ని దానములలో కెల్లా రక్త దానము మిన్న అని,ప్రాణదాన ముతో సమానమని విద్యార్థుల కు తెలియజేశారు. రక్తదానాని కి విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావటం అభినందనీ యమని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు, రక్తదా నం దోహదపడుతుందన్నారు. రక్త దాన శిబిరమునందు 110 మంది విద్యార్థులు స్వచ్ఛందం గా రక్త దానం చేశారు. యన్. యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి.జ్యోతి స్వరూప్, ఎన్. యస్.యస్ కో-ఆర్డినేటర్ల ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ రక్త దాన శిబిరంలో,చీరాల ఏరియా ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి డాక్టర్ రాజా సెల్వన్, వైద్యశాలసిబ్బంది పాల్గొన్నారు.

## జెమిని రెడీమేడ్ షాప్ ను ప్రారంభించిన టిడిపి నేతలు

**పూవ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు,**

**బొల్లా నరసింహారావు, పందిటి హరీష్, ఇర్రి కోటిరెడ్డి**

**పెన్ పవర్ పాముూరు ఆగస్టు 24**

పట్టణంలోని మెయిన్ రోడ్ నందు శనివారం నూతన జెమినీ రెడీమేడ్ షాప్ టిడిపి నేతలు ప్రారంభించారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెమినీ రెడీమేడ్ అధినేతలు బత్తుల ఏడుకొండలు, బత్తుల పుల్లయ్య టిడిపి నాయకులను టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ డివి మనోహర్, ఫోర్ మెన్ కమిటీ మెంబర్ , తెలుగు యువత అధ్యక్షుడు పందిటి హరీష్, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) ను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీర్జాన్, బొల్లా నరసింహారావు ,ఇర్రి కోటిరెడ్డి, డివి మనోహర్,పిడుగు శీను, వాయునేని రాఘవ , సోమిశెట్టి శ్రీనివాసులు, బత్తుల ఏడుకొండలు, బత్తుల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.







## గిరిజన పాఠశాల అభివృద్ధికి

# పట్టభద్రుల సంఘ ఆర్థిక సహాయం

**వేటపాలెం, ఆగస్టు 24,పెన్ పవర్**

చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండ లం, బాపయ్య నగర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశా లలో, వసతుల మెరుగుదలకై, ఉపాధ్యాయ బృందం, పట్టభ ద్రుల సంఘం వారి దృష్టికి తీసు కురాగా, వెంటనే స్పందించిన పట్టభద్రుల సంఘం ప్రతినిధు లు,పాఠశాలలో బాలికలటాయి లెట్స్, వాష్ బేసిన్స్ కొరతగా ఉన్న విషయాన్ని తెలుసుకుని, వాటి ఏర్పాటు గాను, ఐటీసీ వారి మ్యాచింగ్ గ్రాంటుకు, పది వేల రూపాయలు చెక్కును, ఉ న్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు బి.ఏ.గ్రేస్ కి అంద జేశారు. పాఠశాలలో ఉన్నత తరగతులలో, ఉత్తమ మార్కు లు సాధించిన వారికి, ప్రోత్సా హక బహుమతులు అందజేశా రు. హాజరైన 135 మంది విద్యా ర్థులకి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టభద్రుల సం ఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, పాఠశాల



ఉపాధ్యాయబృందం శ్రీహరి బా బు, అరుణ, ప్రియాంక, పద్మా వతి, మాధవి, పట్టభద్రుల సం ఘ సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, జి.శేఖర్ బాబు, పూల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు24**

గిద్దలూరు పట్టణంలోని వైయస్సార్ సెంటర్లో వాహనదారులకు హెల్మెంట్ గురించి గిద్దలూరు రూరల్ సిఐ సురేష్ శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు హెల్మెట్ ధరించడం వలన మీ ప్రాణాలను మీరు కాపాడుకోగలరు వాహన చోదములకు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా తో పాటు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. పట్టణ ప్రజలు ‘ చుట్టుపక్కల గ్రామ ప్రజలు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని రూరల్ సీఐ సురేష్ తెలియజేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

